క్లుప్తంగా

ఘనంగా అయోధ్యకాండ అఖండ పారాయణం



అయోధ్యకాండ పారాయణంలో వేదాలను అలపిస్తున్న పండితులు

తిరుమల: లోక కల్యాణార్థం శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమలలోని నాదనీరాజనం వేదికపై సోమవారం ఉదయం జరిగిన 10వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం చేసింది. అయోధ్యకాండలోని 35 నుండి 39వ సర్గ వరకు మొత్తం ఐదు సర్గల్లో 164 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రంలోని 25 శ్లోకాలు కలిపి మొత్తం 189 శ్లోకాలను పారాయణం చేశారు. ధర్మగిరి వేద పాఠశాల పండితులు రామానుజాచార్యులు, అనంత, మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్ర పండితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు రాజేష్ బృందం 'దేవతల గాచిన దేవుడితడ' అనే కీర్తనను కార్యక్రమ ప్రారంభంలో, 'రామ రామ శ్రీ రఘురామ' అనే సంకీర్తనను చివరిలో రసరమ్యంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ అధికారులు, పండితులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

12న శ్రీకోదండరాముని పుష్పయాగం

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామ స్వామివారి ఆలయంలో ఈనెల 12వ తేదీన పుష్పయాగం నిర్వహించనున్నారు. మేరకు ఈనెల 11వ తేదీన సాయంత్రం పుష్పయాగానికి అంకురార్పణ చేయనున్నారు. 12న ఉదయం 10 నుంచి 11 గంటల వరకు స్వామి, అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు సీతా లక్ష్మణ సమేత శ్రీకోదండరామస్వామివారికి పలు రకాల పుష్పాలతో అభిషేకం చేస్తారు. అనంతరం రాత్రి 7 గంటలకు శ్రీసీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామ స్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తారు. గృహస్తులు ఇద్దరు రూ.1000 చెల్లించి టికెట్ కొనుగోలు చేసి స్వామివారి పుష్పయాగంలో పాల్గొనవచ్చు.

16 నుంచి శ్రీగోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాలు

తిరుపతి కల్చరల్: శ్రీగోవిందరాజ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 16 నుంచి 24వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఈ నెల 15న సాయంత్రం చేపట్టే అంకురార్పణతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం, రాత్రి స్వామివారి వాహన సేవలు ఉంటాయి. ఉత్సవాల సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాస సాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతి రోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

ఫోరం ఫర్ ఆర్టీఐ జిల్లా అధ్యక్షుడిగా ప్రశాంత్

తిరుపతి కల్చరల్: ఫోరం ఫర్ ఆర్టీఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా ఎస్ఆర్ ప్రశాంత్‌ను నియమించినట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షుడు ప్రత్తిపాటి చంద్రమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రశాంత్‌కు బాధ్యతలు అప్పగించినట్లు ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి అజయ్‌ప్రసన్నకుమార్ తెలిపారు.

గంగాధర్‌కు డాక్టరేట్ ప్రదానం

తిరుపతి సిటీ: ప్రతిభకు, జ్ఞానానికి వైకల్యంతో సంబంధంలేదని ఎస్వీయూ ఆర్కియాలజీ విభాగం పరిశోధక విద్యార్థి శ్రీపాద గంగాధర్ నిరూపించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర అధ్యాపకుడైన ఆయన హిస్టరీ అండ్ ఆర్కియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ భాస్కర్‌రెడ్డి పర్యవేక్షణలో హిస్టారికల్ స్టడీ ఆఫ్ గద్వాల్ సంస్థానం అనే అంశంపై పరిశోధనా పత్రాలు సమర్పించారు. దీంతో ఆయనకు సోమవారం డాక్టరేట్ పట్టా అందజేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి దామ్లానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

పుదిపట్లలో పచ్చ పైత్యం
– దళిత నేత బైక్ దహనం

తిరుపతి రూరల్: పుదిపట్ల పంచాయతీలో దళితులపై పచ్చపైత్యం ప్రదర్శించారు. పంచాయతీకి చెందిన దళిత నాయకుడు పందేటి గోపికి చెందిన బైక్‌ను ఆదివారం అర్ధరాత్రి టీడీపీకి చెందిన సర్పంచ్ సుధాకర్ అనుచరులు పెట్రోల్ పోసి తగలపెట్టారని బాధితుడు ఆరోపించాడు. పుదిపట్ల అరుంధతివాడలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయం ఎదుట గోపి తన బైక్‌ను పార్కు చేసి తిరుపతికి వచ్చాడు. అరుంధతివాడలో రాత్రి ప్రచారం చేసిన సుధాకర్, అతని అనుచరులు తిరిగి వెళ్లేటప్పుడు గోపికి చెందిన బైక్‌పై పెట్రోలు పోసి కాల్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వైఎస్ఆర్ సీపీ యూత్ నాయకుడిగా ఉన్న గోపిపై రాజకీయ కక్షతోనే అతని బైక్‌ను తగలబెట్టారని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆమేరకు సోమవారం చంద్రగిరి డీఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ప్రశాంత పల్లెల్లో చిచ్చు పెట్టేందుకు సర్పంచ్ సుధాకర్ కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. పంచాయతీ అధ్యక్షుడు మల్లారపు మహేంద్ర, బడి వెంకటేష్‌యాదవ్, మురళి, రాజు, గంగయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక నగరికి అభివృద్ధి హంగులు

నియోజకవర్గ తిరుపతి ముఖచిత్రం



తిరుపతి శ్రీనివాస సేతు వంతెన

తిరుపతి తుడా: ఆధ్యాత్మిక రాజధానిగా విరాజిల్లుతున్న తిరుపతి నగరం అభివృద్ధిలో కొత్త పుంతలు తొక్కుతోంది. గడిచిన నాలుగున్నరేళ్లలో అభివృద్ధిలో ఎంతో ప్రగతి సాధించింది. తిరుపతి నగరం శ్రీవారి కరుణాకటాక్షాలతో ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. అలాంటి తిరుపతి నియోజకవర్గం రాజకీయ చదరంగంలోనూ ప్రత్యేక గుర్తింపు పొందింది. తమిళనాడు రాష్ట్రంలో ఉన్న తిరుపతి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్‌లో చేరింది. కొత్తగా రాజకీయ పార్టీలు స్థాపించినవారు తిరుపతిలో పోటీ చేస్తే గెలుపొందుతారనే సెంటిమెంట్ సైతం ఉంది. మూటగట్టుకున్నాడు.

ఎడ్యుకేషన్, మెడికల్ హబ్

తిరుపతి నగరం ఎడ్యుకేషన్, మెడికల్ హబ్‌గా రూపాంతరం చెందుతోంది. ఏడు యూనివర్సిటీలు, మూడు వైద్య కళాశాలలు, ప్రయివేట్ కార్పొరేట్ విద్య సైతం అందుబాటులోకి వచ్చింది. ఎన్టీఆర్ హయాంలో మహిళా వర్సిటీ, స్విమ్స్ యూనివర్సిటీలను స్థాపించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఎస్వీ వెటర్నరీ వర్సిటీ, వేదిక్ వర్సిటీలు ఏర్పాటు చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇటీవల టాటా క్యాన్సర్ ఆసుపత్రిని ప్రారంభించారు. చిన్న పిల్లల కోసం హృదయాలయ చికిత్స కేంద్రాన్ని స్థాపించారు. ఇదే స్ఫూర్తితో రూ.450 కోట్లతో చిన్న పిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని స్థాపిస్తున్నారు. దాదాపు 300 కోట్లతో క్యాన్సర్ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నారు. ఈ రెండు ఆసుపత్రులు దాదాపుగా పనులు పూర్తి చేసుకున్నాయి. రుయా ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీగా అభివృద్ధి చేశారు. నాడు–నేడు పథకం ద్వారా ప్రభుత్వ బడులను కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లారు. ఇలా తిరుపతి నగరం మెడికల్, ఎడ్యుకేషన్ హబ్‌గా నాలుగన్నరేళ్లలో అభివృద్ధి చెందింది.

ఆధ్యాత్మిక రాజధాని తిరుమల

కలియుగ పుణ్యక్షేత్రంగా తిరుపతి, తిరుమల భాసిల్లుతున్నాయి. హైందవ మతంలో ఆధ్యాత్మిక రాజధానిగా ప్రపంచ గుర్తింపు పొందింది. ప్రముఖ యాత్రా స్థలం కావడంతో రోజూ లక్ష మంది యాత్రికులు తిరుపతికి వచ్చి వెళ్తుంటారు. ప్రపంచంలో రోజూ అత్యధిక మంది దర్శించుకునే ఆలయాల్లో తిరుమల రెండవదిగా చరిత్రకెక్కింది. టెంపుల్ సిటీగా ఉన్న తిరుపతి ఇటీవల నాలుగేళ్లలో స్మార్ట్ సిటీగా, స్వచ్ఛ తిరుపతిగా జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుంది.

తిరుపతి జిల్లా ఏర్పాటు

జిల్లాల పునర్విభజనలో భాగంగా 2022 ఏప్రిల్ 4న తిరుపతి నగర కేంద్రంగా తిరుపతి జిల్లా ఏర్పాటైంది. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ స్వరూపాన్ని జిల్లాగా ప్రకటించారు. అయితే తిరుపతి పార్లమెంట్ పరిధిలోని సర్వేపల్లి నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో విలీనం చేశారు. అలాగే చిత్తూరు జిల్లా పరిధిలోని చంద్రగిరి నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో కలిపారు. నగరి నియోజకవర్గం నుంచి వడమాలపేట, పుత్తూరు ప్రాంతాన్ని జిల్లా పరిధిలోకి తీసుకొచ్చారు.

ఇది మీకు తెలుసా....

- 1130 ఏట ఫిబ్రవరి 24న భగవత్ రామానుజాచార్యులవారి స్వహస్తాలతో గోవిందరాజపురంగా పురుడు పోసుకుంది.
- 13వ శతాబ్దం నుంచి తిరుపతి పట్టణంగా పిలవబడుతోంది.
- తిరుపతి పట్టణం ఏర్పడి 893 ఏళ్లు పూర్తి చేసుకుంది.



ఓటర్ల వివరాలు

మహిళలు	1,50,100
పురుషులు	1,48,101
ఇతరులు	38
మొత్తం ఓటర్లు	2,98,239
పోలింగ్ బూత్‌లు	267
తిరుపతి జనాభా	4,20,156



తిరుపతి నియోజకవర్గంలో 2019 నుంచి 2023 డిసెంబర్ వరకు వివిధ పథకాల ద్వారా చేకూరిన లబ్ధి

డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ)		
అమ్మఒడి	28,231	114,42,71,289
జగనన్న విద్యా దీవెన	19,198	74,15,37,967
జగనన్న వసతి దీవెన	15,477	26,10,88,343
విదేశీ విద్యాదీవెన	0	0
రైతు భరోసా	13,171	62,51,27,450
క్రాప్ ఇన్సూరెన్స్	1610	2,44,52,170
సున్నా వడ్డీ పంటలు	2290	65,41,816
ఇన్‌పుట్ సబ్సిడీ	847	92,10,016
మత్స్యకార భరోసా	6	80,000
వైఎస్ఆర్ పింఛన్ కానుక	24007	216,48,35,750
వెఎస్సార్ చేయూత	8950	35,56,50,000
ఆసరా	30699	105,57,48,114
సున్నా వడ్డీ	44487	18,56,86,255
కాపు నేస్తం	2338	9,02,10,000
ఈబీసీ నేస్తం	1974	5,08,80,000
కల్యాణమస్తు	35	27,20,000
వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ	11057	49,82,26,558
వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా	5868	4,41,89,426
హౌసింగ్	12917	84,16,51,119
వైఎస్ఆర్ బీమా	459	7,03,70,000
వాహన మిత్ర	3189	9,13,76,000
నేతన్న నేస్తం	43	23,04,000
చేదోడు	2164	4,53,90,000
కోవిడ్	46839	4,68,99,000
జగనన్న తోడు(వడ్డీ)	5487	23,73,143
మొత్తం		836,05,80,715
ఇన్ డైరెక్ట్ బెనిఫిట్స్ (నాన్ డీబీటీ)		
ఇంటి స్థలాలు	19204	492,79,39,402
విద్యాకానుక	6464	4,59,07,328
విద్యార్థులకు ట్యాబ్	1048	1,38,56,656
జగనన్న తోడు(రుణం)	10148	18,89,45,612
గోరుముద్ద	6590	6,52,87,130
వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ	18618	34,87,15,140
రైస్ కార్డులు	35666	11,72,280,104
మొత్తం		676,29,31,372

సంక్షేమం,అభివృద్ధి భూమనకే సాధ్యం

- కూటమి వంచన మాటలు నమ్మితే తిరోగతి
- వైఎస్ఆర్ సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ



నీలం బాలాజీ

తిరుపతి కల్చరల్: ప్రజా సంక్షేమానికి, తిరుపతి నగర అభివృద్ధికి ఎనలేని కృషి చేసి నేడు ప్రజాక్షేత్రంలో ప్రజల అండ కోరుతున్న ఘనత భూమన కుటుంబానికే దక్కిందని, ఆ కుటుంబాన్ని ఆశీర్వదించాలని వైఎస్ఆర్ సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ పిలుపు నిచ్చారు. సోమవారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో జనరంజక పాలన అందించి ప్రజా పక్షపాతిగా నిలిచారన్నారు. సీఎం జగన్ ఆశయాలకు అనుగుణంగా తిరుపతి ప్రజల సంక్షేమానికి నిస్వార్థంతో కృషి చేసిన ఘనత ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిదేనన్నారు. తిరుపతిలో మూడు లక్షలకుపైగా ఓటర్లు ఉంటే ఇందులో 2 లక్షల మందికిపైగా సంక్షేమ ఫలాలను పార్టీలకు అతీతంగా అందుకున్నారని తెలిపారు. ఇవేకాక టీటీడీ చైర్మన్‌గా టీటీడీ ఉద్యోగులతోపాటు విశ్రాంత ఉద్యోగులకు సైతం సొంతింటి కల నెరవేర్చారని తెలిపారు. కరోనా సమయంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం పటిష్ట చర్యలు తీసుకోవడంతోపాటు మొక్కవోని మనోస్థైర్యంతో 200 మంది కరోనా మృతదేహాలకు దహనక్రియలు చేసి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారన్నారు. తండ్రికి తగిన తనయుడిగా భూమన అభినయ్ కేవలం డెప్యూటీ మేయర్‌గా తిరుపతిలో అభివృద్ధిని పరుగులెత్తించి ప్రజా మన్ననలు అందుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజల మేలు ఎరుగని కూటమి నేతలు కుల రాజకీయాలు నడుపుతూ ఓటర్లను మభ్యపెట్టే కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కూటమి కుట్రలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అభివృద్ధి చేసి చూపించిన భూమన కుటుంబానికి ప్రజలందరూ అండగా నిలిచి అభినయ్ గెలుపులో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

ముస్లింల సంక్షేమానికి సీఎం జగన్ భరోసా

- వైఎస్ఆర్ సీపీ గెలుపుతో భావితరాలకు భవిష్యత్తు
- ముస్లింలకు మైనారిటీ నేతల పిలుపు



మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సీపీ మైనారిటీ విభాగం జోనల్ కోఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి

తిరుపతి కల్చరల్: ముస్లిం మైనారిటీలను అక్కున చేర్చుకొని వారి సంక్షేమానికి భరోసా కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని ముస్లిం మైనారిటీ నాయకులు తెలిపారు. యావత్ ముస్లింలు ఆయనకు అండగా నిలిచి భావితరాలకు ఉజ్వల భవిష్యత్ అందించాలని వారు పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో వైఎస్ఆర్ సీపీ మైనారిటీ విభాగం జోనల్ కో–ఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన ఐదేళ్లలో ముస్లింలకు సముచిత స్థానం కల్పిస్తూ అన్ని రంగాలలో వారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికల నేపథ్యంలో కోవూరు సభలో సీఎం జగన్ మాట్లాడుతూ ముస్లింల రిజర్వేషన్లు తీసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారన్నారు. ఎన్నికల ప్రచార సభలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా రిజర్వేషన్ రద్దు చేస్తామని బాహాటంగా ప్రకటించి ముస్లింల నయవంచనకు గురి చేశారన్నారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీ నేత చంద్రబాబు రిజర్వేషన్ రద్దుపై ప్రశ్నించకపోవడం దుర్మార్గమన్నారు. నిన్న తిరుపతిలో జరిగిన కూటమి సమావేశంలో టీడీపీ మాజీ ఎమ్మెల్సీ షరీఫ్ మాట్లాడుతూ ముస్లింలకు సంక్షేమం మాట చెప్పకుండా శ్మశానాలు, మసీదులు బాగు చేస్తామని మోసపు మాటలు మాట్లాడారన్నారు. కూటమి నేతలకు యావత్ ముస్లింలు రానున్న ఎన్నికల్లో గుణపాఠం చెప్పకపోతే బానిసలుగా మారుస్తారన్నారు. ఈ నేపథ్యంలో ముస్లింలందరూ మేల్కొని సీఎం జగన్‌కు అండగా నిలిచి ఆయనను ముఖ్యమంత్రి చేసుకోవాలన్నారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.ఖాదర్‌బాషా మాట్లాడుతూ తిరుపతిలో ముస్లింల సంక్షేమానికి భరోసా ఇచ్చే వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయరెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. వైఎస్ఆర్ సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి చాంద్‌బాషా, నాయకులు ఎస్.మహ్మద్, ఇనయతుల్లా, ఎస్.సలీం, ఎస్.అన్వర్, బీసీ నేత బుసగాని లక్ష్మయ్య పాల్గొన్నారు.

హోం ఓటింగ్ ఏర్పాట్లు పరిశీలన



తిరుపతి తుడా: దివ్యాంగులు, వృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ హోం ఓటింగ్ అవకాశాన్ని కల్పించింది. ఇందుకు సంబంధించి సోమవారం హోం ఓటింగ్ మోడల్‌ను తిరుపతి నియోజకవర్గ ఎన్నికల అబ్జర్వర్ ఉజ్వల్‌కుమార్ ఘోష్, రిటర్నింగ్ అధికారి అదితి సింగ్ పరిశీలించారు.

రాస్ మునిరత్నంకు ఘన నివాళి



రక్తదానం చేస్తున్న రాస్ సిబ్బంది

తిరుపతి కల్చరల్: రాస్ అధినేత, పద్మశ్రీ డాక్టర్ మునిరత్నం తృతీయ వర్ధంతి సందర్భంగా సోమవారం రాస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రాస్ సిబ్బంది 200 యూనిట్లు రక్తదానం చేశారు. రాస్ ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటరత్నం మాట్లాడుతూ నిరంతర శ్రామికుడు, కృషీవలుడు మునిరత్నం అందించిన సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, అలిపిరి, కపిలతీర్థం వద్ద 500 మందికి అన్నదానం చేశారు. రాస్ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి నాయుడు, డైరెక్టర్స్ వి.నాగరాజు, యువరాజు, మోహన్, ప్రసాద్, నందిని, రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

● విందు రాజకీయం





తిరుపతి నగరంలో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఎన్నికల నియమావళిని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ఎన్నికల అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఒక పార్టీకి అనుకూలంగా ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది. ఎన్నికల నిబంధనలు కఠినంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ తరచూ హెచ్చరిస్తున్నా లక్ష్య పెట్టడం లేదు. సోమవారం మధ్యాహ్నం జనసేన అసెంబ్లీ అభ్యర్థి అరణి శ్రీనివాసులు పార్టీ కార్యాలయంగా భావిస్తున్న రామతులసీ కల్యాణ మండపంలో వేలాది మందికి విందు ఏర్పాటు చేసి, ప్రలోభాలకు గురి చేశారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

ఎంపీ అభ్యర్థి సతీమణి ప్రచారం





శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం కొత్తవీరాపురం గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్ఆర్ సీపీ ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి సతీమణి నవ్యా కిరణ్, పార్టీ నేతలు – సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు

తిరుపతి లీగల్: హత్య కేసులో నలుగురికి జీవిత ఖైదు, ఒక్కొక్కరికి రూ.500 చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి పదో అదనపు జిల్లా జడ్జి టి.రామచంద్రుడు సోమవారం తీర్పు చెప్పారు. కోర్టు మానిటరింగ్ అధికారి ఈశ్వరయ్య తెలిపిన కేసులోని వివరాలిలా ఉన్నాయి. తిరుపతి పీకే లే అవుట్‌కు చెందిన మురళి జై గణేష్ స్థానికంగా ఉన్న గోవా బార్ వద్ద చికెన్ పకోడీ సెంటర్ నిర్వహించేవాడు. తిరుపతి పీకే లే అవుట్‌కు చెందిన ఎం.నారాయణ మద్యం తాగడానికి బార్‌కు వెళ్లాడు చికెన్ పకోడీ ఉచితంగా ఇవ్వాలంటూ అతను జై గణేష్‌ని డిమాండ్ చేసేవాడు. దీనిపై అతను నారాయణపై కక్ష పెంచుకున్నాడు. 2018 నవంబర్ నెలలో మురళి జై గణేష్ అతనితోపాటు మురళి సాయికుమార్, తిరుపతి సింగాలగుంటకు చెందిన పి.శ్రీకాంత్, వైఎస్ఆర్ కడప జిల్లా మైదుకూరు మండలం, నల్లపురెడ్డిపల్లికి చెంది ప్రస్తుతం తిరుపతి రెడ్డిరెడ్డి కాలనీలో నివశిస్తున్న జెట్టి మల్లికార్జునతో నారాయణ ఇంటి వద్దకు వెళ్లాడు. నారాయణను ఇంటి నుంచి బయటకు రావాలంటూ దుర్భాషలాడాడు. ఇంట్లో నుంచి బయటకు రాకుంటే చంపుతామంటూ బెదిరించాడు. ఆ అరుపులు విని నారాయణ తండ్రి ధర్మయ్య వారి వద్దకు వచ్చి ఇంటి దగ్గర నుంచి వెళ్లాలని కోరాడు. దీనికి జై గణేష్ నిరాకరించాడు. జై గణేష్ అతని ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి నారాయణను మొదటి అంతస్తు నుంచి లాక్కుంటూ రోడ్డుపైకి తీసుకొచ్చాడు. నలుగురు కలిసి అతనిపై తీవ్రంగా దాడి చేశారు. చుట్టుపక్కల ప్రజలు అక్కడికి రావడంతో నలుగురు అక్కడ నుంచి వెళ్లిపోయారు. తీవ్ర గాయాలపాలైన నారాయణను అతని కుటుంబ సభ్యులు స్థానిక రుయా ఆసుపత్రికి తరలించారు. 2018 నవంబర్ 28వ తేదీ నారాయణ చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనిపై అతని తండ్రి ధర్మయ్య తిరుపతి ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి నలుగురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. నేరం నలుగురిపై రుజువు కావడంతో న్యాయమూర్తి వారికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున ఏపీపీ కోటేశ్వర్‌రెడ్డి వాదించారు.

క్లుప్తంగా

వంద శాతం హోం పోలింగ్ పూర్తి

పాకాల: మండలంలో నిర్వహించిన హోం పోలింగ్ వంద శాతం పూర్తి అయినట్లు ఎన్నికల పీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 85 సంవత్సరాలు నిండిన వారు, దివ్యాంగులు మొత్తం 16 మంది ఉన్నారని పేర్కొన్నారు. వీరికి హోం ఓటింగ్ నిర్వహించి 100 శాతం పోలింగ్ పూర్తి చేసినట్లు వివరించారు. ఏపీఓలు రమ్య, కాలేషా, పవన్‌కుమార్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధికి ఓటు వేయండి


ప్రచారంలో ఎంపీపీ యుగంధర్‌రెడ్డి

భాకరాపేట: సంక్షేమాభివృద్ధికి ఓటు వేసి జగనన్న ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని చిన్నగొట్టిగల్లు ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని 13 పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. భాకరాపేట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. జంగావాండ్లపల్లె పంచాయతీ వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, సర్పంచ్ సింహాల విమల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. చట్టివారిపాళెంలో జడ్పీటీసీ స్వరూప, ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. సర్పంచులు సాకిరి భూపాల్, విజయ్‌కుమార్, మాధవి, శశిప్రియ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిరుపతి రూరల్: పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిపై తనపల్లి క్రాస్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వడమాలపేట మండలం యనమలపాళెంకు చెందిన అజయ్‌సాయి(45) తన ఇద్దరు పిల్లలతో కలసి మోటార్ సైకిల్‌పై తిరుపతికి వచ్చాడు. పనులు పూర్తి చేసుకుని తిరిగి స్వగ్రామానికి బయల్దేరాడు. తనపల్లి క్రాస్ వద్దకు చేరుకోగానే అమరరాజా కంపెనీకి చెందిన బస్సు అతి వేగంగా వచ్చి మోటార్ సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అజయ్‌సాయి తలకు తీవ్రగాయమైంది. పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. అజయ్‌సాయిని తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించారు. తీవ్ర రక్తస్రావం కావడంతో అజయ్‌సాయి చికిత్స పొందుతూ మృతి చెందాడు. తిరుపతి రూరల్ ఎస్‌ఐ షేక్షావలి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.


బీటీఆర్‌పురంలో ప్రజలకు అభివాదం చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

బీటీఆర్‌పురంలో ఫ్యాన్ గాలి

- పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సీపీలో చేరిన టీడీపీ సానుభూతిపరులు
- బైక్ ర్యాలీతో హోరెత్తించిన శెట్టిపల్లి పంచాయతీ యువత

తిరుపతి మంగళం: తెలుగుదేశం పార్టీకి బలంగా చెప్పుకునే బీటీఆర్ పురంలో ఫ్యాను గాలి జోరుగా వీస్తోంది. గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి పనులు చేపట్టడంతో ఇంతకాలం టీడీపీ సానుభూతిపరులుగా ఉన్న వారంతా ఫ్యాన్ కిందకు చేరారు. మే 13న జరిగే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు.. ఇంతకాలం టీడీపీకి సానుభూతిపరులుగా బలమైన వర్గాన్ని కలిగి ఉన్న విజయరెడ్డి, గోపిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు, యువకులు వైఎస్ఆర్ సీపీలోకి చేరారు. వీరందరికీ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మంగళం పంచాయతీ పరిధిలోని బీటీఆర్ పురంలో సోమవారం ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ ఇంచార్జ్ చిలమంద మునిక్రిష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. యువత సప్తగిరికాలనీ నుంచి రణధీర్‌పురం, మంగళం క్వార్టర్స్ మీదుగా బీటీఆర్ పురం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి మోహిత్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన సభలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ టీడీపీకి బలమని చెప్పుకునే బీటీఆర్‌పురంలో వైఎస్ఆర్ సీపీని పటిష్టం చేసిన ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండి ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా ఆదుకుంటానని మాట ఇచ్చారు. చెవిరెడ్డి కుటుంబం మీద నమ్మకంతో వచ్చిన బీటీఆర్‌పురంవాసులు అందరికీ మంచి జరిగేలా చూస్తానని తెలిపారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో పాటు తాము వ్యక్తిగతంగా చేసిన సేవా కార్యక్రమాలను యథావిధిగా కొనసాగిస్తూ ప్రజలందరికీ మేలు చేస్తామన్నారు. అంతకు ముందు మాజీ ఎంపీపీ, ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీ వైఎస్ఆర్ సీపీ ఇన్ చార్జి చిలమంద మునిక్రిష్ణ మాట్లాడుతూ నేనున్నాను అంటూ ప్రతి ఇంటికీ ఓ పెద్ద దిక్కుగా సాయం చేస్తూ వచ్చిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చంద్రగిరి ప్రజలు ఎంతో రుణపడి ఉన్నారన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆయన బిడ్డ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి రుణం తీర్చుకోవాలని సూచించారు. మోహిత్‌రెడ్డి విజయమే లక్ష్యంగా యువత కష్టపడి పనిచేయాలన్నారు. వైఎస్ఆర్ సీపీ నేత బత్తల గోపి మాట్లాడుతూ మోహిత్‌రెడ్డి విజయమే లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని, బీటీఆర్ పురంలో ఫ్యాను స్పీడు పెరిగిందన్న విషయం ఓట్ల రూపంలో చూపించాలన్నారు. చివరగా కొత్తగా పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు.

కొత్తగా పార్టీలో చేరిన వారు వీరే..

మంగళం క్వార్టర్స్‌లోని బీటీఆర్ పురం, మోడల్ కాలనీ, క్రిష్ణవేణి యాదవ కాలనీల నుంచి యువకులు పెద్ద ఎత్తున వైఎస్ఆర్ సీపీలో చేరారు. వీరిలో విజయ రెడ్డి, గోపీనాథ్ రెడ్డి, జయచంద్ర, కీర్తి, మంజు, లత, బాబ, రహీమ్, గిరి, చంద్ర, పురుషోత్తం, సలీం, దిలీప్, మహేష్, సతీష్, పవన్, యువరాజ్, సీకేఆర్, ప్రసాద్, భరత్, లోకేష్, మహేష్, ముని, సుబ్బు, మురగేష్, లోక, తులసి, మస్తాన్, మోహిత్, సుధ, రోహిత్‌రెడ్డి ఉన్నారు. డివిజన్ అధ్యక్షుడు ప్రళయకావేరి నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, అశోక్ రెడ్డి, గుండ్రాజు శివశంకరరాజు, బైరెడ్డి రమేష్, మల్లెమొగ్గలు ఉమాపతి, తిరుమల ప్రసాద్ బాబు, చిలమంద హరికృష్ణ రజాక్ , మహమ్మద్ ఖాసిం, మొదలియార్ రమేష్, నాయకులు శేఖర్ రెడ్డి, బత్తుల గోపి, రాంబాబు, వరుణ్, లక్ష్మయ్య, గణేష్ పాల్గొన్నారు.


మంగళం క్వార్టర్స్‌లో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న మోహిత్‌రెడ్డి


సభకు హాజరైన జనంలో ఓ భాగం

మంగళంలో టీడీపీ-జనసేనలకు భారీ షాక్


బీటీఆర్‌పురంలో వైఎస్ఆర్ సీపీలో చేరినవారితో ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

- టీడీపీ సీనియర్ నాయకుడు టెంకాయల గంగాధర్‌తోపాటు వైఎస్ఆర్ సీపీలో 46 కుటుంబాలు
- బీటీఆర్‌కాలనీకి చెందిన 26మంది యువత పార్టీలో చేరిక


బీటీఆర్‌పురం కాలనీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి మంగళం: మంగళం బీటీఆర్‌కాలనీలో టీడీపీ–జనసేన పార్టీలకు భారీ షాక్ తగిలింది. 30 ఏళ్ల పాటు టీడీపీ జెండా మోసిన సీనియర్ నాయకుడు టెంకాయల గంగాధర్‌తోపాటు 46 కుటుంబాలు సోమవారం వైఎస్ఆర్ సీపీ యూత్‌నాయకుడు తుంటి సుధాయాదవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారితోపాటు బీటీఆర్‌కాలనీలోని 17, 18, 19వ లైన్లలో నివాసం ఉంటున్న టిడిపి, జనసేనలకు చెందిన 26 మంది యువత వైఎస్ఆర్ సీపీలో చేరారు. టెంకాయల గంగాధరంతోపాటు యువత ప్రవీణ్, అశోక్, ఢిల్లీ, సుకుమార్, దీన, కార్తీక్‌లకు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా వైఎస్ఆర్ సీపీలోకి ఆహ్వానించారు. జగనన్న పాలన, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సేవాగుణం, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చొరవకు ఆకర్షితులయ్యామని వైఎస్ఆర్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులు, యువత తెలిపారు. చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా పని చేస్తామని వారు స్పష్టం చేశారు. యువనాయకుడు మోహిత్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉంటేనే చంద్రగిరి నియోజకవర్గంలోని యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం తమకుందన్నారు. ఎంపీటీసీ లీలాయాదవ్, నాయకులు రాఘవులు, మాధవ, ప్రసాద్, బాబు, నాగరాజు, ఢిల్లీప్రసాద్, మురగ, మణికంఠ, ప్రదీప్, రాజేష్ పాల్గొన్నారు.

పుదిపట్లలో పచ్చ పైత్యం

– దళిత నేత బైక్ దహనం

తిరుపతి రూరల్: పుదిపట్ల పంచాయతీలో దళితులపై పచ్చపైత్యం ప్రదర్శించారు. పంచాయతీకి చెందిన దళిత నాయకుడు పందేటి గోపికి చెందిన బైక్‌ను ఆదివారం అర్ధరాత్రి టీడీపీకి చెందిన సర్పంచ్ సుధాకర్ అనుచరులు పెట్రోల్ పోసి తగలపెట్టారని బాధితుడు ఆరోపించాడు. పుదిపట్ల అరుంధతివాడలో వైఎస్ఆర్ సీపీ కార్యాలయం ఎదుట గోపి తన బైక్‌ను పార్కు చేసి తిరుపతికి వచ్చాడు. అరుంధతివాడలో రాత్రి ప్రచారం చేసిన సుధాకర్, అతని అనుచరులు తిరిగి వెళ్లేటప్పుడు గోపికి చెందిన బైక్‌పై పెట్రోలు పోసి కాల్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. వైఎస్ఆర్ సీపీ యూత్ నాయకుడిగా ఉన్న గోపిపై రాజకీయ కక్షతోనే అతని బైక్‌ను తగలబెట్టారని, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆమేరకు సోమవారం చంద్రగిరి డీఎస్పీ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ప్రశాంత పల్లెల్లో చిచ్చు పెట్టేందుకు సర్పంచ్ సుధాకర్ కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. పంచాయతీ అధ్యక్షుడు మల్లారపు మహేంద్ర, బడి వెంకటేష్‌యాదవ్, మురళి, రాజు, గంగయ్య పాల్గొన్నారు.


పుదిపట్లలో టీడీపీ నేతలు పెట్రోలు పోసి తగలపెట్టిన బైక్

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం... మోహిత్‌రెడ్డిని గెలిపిద్దాం


పేరూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి మంజుల, వైఎస్ఆర్ సీపీ నాయకులు

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గ ప్రజలను తన కుటుంబ సభ్యులకంటే ఎక్కువగా ఆదరించి.. ఆపత్కాలంలో అన్నీ తానై కంటికిరెప్పలా కాపాడుకున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి స్ఫూర్తితో పోటీ చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని చెవిరెడ్డి మంజుల విన్నవించారు. తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో సోమవారం ఆమె ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపలో ఆమెకు హారతులు పట్టి సాదరంగా స్వాగతం పలికారు. మోహిత్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరు సైనికులుగా పని చేయాలని, అప్పుడే అన్ని కాలనీలు అభివృద్ధిలో పరుగులు పెడతాయన్నారు. సంక్షేమ సారథి జగనన్న సీఎంగా మరోసారి అధికారం చేపట్టాలని, తద్వారా పేదరికం లేని సమాజం ఏర్పాటు అవుతుందన్నారు. సంక్షేమ పథకాలు పొందిన ప్రతి ఒక్క లబ్ధిదారు మోహిత్‌రెడ్డికి తప్పకుండా ఓటు వేసి ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

హోరెత్తుతున్న ఇంటింటి ప్రచారం


పనపాకంలో వైఎస్ఆర్ సీపీ ఎన్నికల ప్రచారం


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఉప సర్పంచ్ పెదబాబు


నరసింగాపురంలో ప్రచారం చేస్తున్న ఎంపీటీసీ అశ్వినీ ప్రవీణ్ కుమార్

చంద్రగిరి: నియోజకవర్గంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ వైఎస్ఆర్ సీపీ నాయకులు ప్రచారం హోరెత్తిస్తున్నారు. సోమవారం మండల వ్యాప్తంగా ఆయా పంచాయతీలలో స్థానిక నాయకులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కుమారుడిని తాము ఆదరిస్తామంటూ గ్రామీణ ప్రాంతాల్లో వైఎస్ఆర్ సీపీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. రానున్న ఎన్నికల్లో మోహిత్ రెడ్డి భారీ మెజారిటీతో చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలుస్తున్నాడని ఇందులో ఎవరికి అనుమానం అవసరం లేదని ప్రజలు స్పష్టం చేశారు.

చంద్రగిరిలో జోరుగా పోస్టల్ బ్యాలెట్

- రెండో రోజు ఓటు హక్కు వినియోగించుకున్న 1020 మంది
- ఇంకా ఓటు వేయని ఉద్యోగులు 353 మంది

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో ఉద్యోగులు జోరుగా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. నియోజకవర్గంలో మొత్తం 3455 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. మొదటి రోజు ఆదివారం అత్యధికంగా 2082 మంది ఓటు హక్కును వినియోగించుకుంటే, రెండో రోజు సోమవారం 1020 మంది ఓటు వేశారు. దీంతో రెండు రోజుల్లో మొత్తం 3102 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇంకా 353 మంది ఓటు కోసం రావాల్సి ఉంది. చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించి తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, తిరుపతి ఆర్డీఓ నిషాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పెద్ద సంఖ్యలో మౌలిక వసతులను కల్పించారు. మొదటి రోజు పోలీసు, రెవెన్యూ అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఓటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరిగింది. మంగళవారం, బుధవారం కూడా పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి నిషాంత్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అవకాశం ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

చంద్రగిరి నియోజకవర్గ సమాచారం

సచివాలయాలు	108
రైతు భరోసా కేంద్రాలు	73
ఆర్బీకేల్లో వెటర్నరీ కేంద్రాలు	32
వెటర్నరీ ఆస్పత్రులు	31
విలేజ్ హెల్త్ క్లినిక్‌లు	89
ఎంఎస్‌ఎంఈలు	42
జనాభా వివరాలు	
చంద్రగిరి నియోజకవర్గంలో మొత్తం మండలాలు	6
నియోజకవర్గంలో మొత్తం జనాభా	3,40,234
పురుషులు	1,69,960
మహిళలు	1,70,274

ఓటర్ల వివరాలు	
	మొత్తం ఓటర్లు: 3,08,916
	పురుషులు: 1,50,249
	మహిళలు: 1,58,607
	ఇతరులు : 60

చంద్రగిరి.. అభివృద్ధి గిరి..


విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయలు కోట

- ప్రాచీన చరిత్ర కలిగిన చంద్రగిరి
- కలియుగ ప్రత్యక్షదైవం శ్రీనివాసుడు నడయాడిన పుణ్యభూమి
- శిథిలం నుంచి స్వర్ణశోభితం వరకు కాంతులీనుతున్న వకులమాత ఆలయం

తిరుపతి రూరల్: కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామి నడయాడిన పవిత్రభూమి.. స్వామివారు కొలువైన శేషాచలం అడవులు.. మరోవైపు ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం.. నడిమధ్యన విజయసామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయల స్వర్ణ యుగం నాటి తీపిగుర్తుగా రాజీవితో ఉన్న చంద్రగిరి కోట.. రైతులకు కల్పతరువుగా నిలుస్తున్న స్వర్ణముఖి నది పరవళ్లు.. పచ్చని పండ్లతోటలు.. పండ్లరారాజు మామిడి మార్కెట్‌కు దిక్సూచీలా నిలుస్తోంది చంద్రగిరి నియోజకవర్గం. ఇక్కడ నుంచే చంద్రబాబు రాజకీయ జీవితం ప్రారంభమైనా.. సామాన్యుడి చేతిలో ఓడించి చంద్రబాబును కుప్పానికి తరిమిన చరిత్ర కూడా చంద్రగిరిదే.. గల్లా కుటుంబం రెండు దశాబ్దాల పాటు చక్రం తిప్పితే.. సాధారణ కార్యకర్తగా జీవితం ప్రారంభించి, వైఎస్సార్ కుటుంబానికి వీరవిధేయుడుగా ఘనత కెక్కి, మంత్రి హోదాలో గల్లా అరుణకుమారిని ఓడించి వైఎస్సార్‌సీపీకి నియోజకవర్గాన్ని కంచుకోటగా మలచడమే కాకుండా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రస్తుతం నియోజకవర్గాన్ని శాసిస్తున్నారు. చెవిరెడ్డి కేంద్ర రాజకీయాల వైపు దృష్టి సారించడంతో ఆయన కుమారుడు, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రస్తుతం నియోజకవర్గంలో రాజకీయాలను నడిపిస్తున్నారు.

నియోజకవర్గ చరిత్ర ఇదీ..

రాష్ట్రంలో అతిపెద్ద నియోజకవర్గాల్లో చంద్రగిరి ఒకటి. ఓటర్ల పరంగా రాష్ట్రంలోనే మొదటిస్థానం. 1952వ సంవత్సరంలో చంద్రగిరి నియోజకవర్గంగా రూపాంతరం చెందింది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆదికేశవులు నాయుడు నిలబడి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అటు తరువాత చంద్రగిరి నియోజకవర్గం కాస్త తవణంపల్లి నియోజకవర్గంగా మారింది. ఒక రకంగా చెప్పాలంటే 1952 తర్వాత చంద్రగిరి నియోజకవర్గమే లేదు. అటు తరువాత 1978లో చంద్రగిరి నియోజకవర్గంగా తిరిగి రూపాంతరం చెందింది. 1955 నుంచి 1962 వరకు పాటూరి రాజగోపాల్ నాయుడు(మాజీ మంత్రి గల్లా అరుణకుమారి తండ్రి) స్వతంత్ర పార్టీ అదేవిధంగా కృషి కార్ లోక్ పార్టీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. ఆచార్య ఎన్జీరంగా స్థాపించిన పార్టీ కృషికార్ లోకల్ పార్టీ. అయితే 1978వ సంవత్సరంలో మరోసారి నియోజకవర్గంగా పురుడు పోసుకున్న చంద్రగిరిలో ఎస్వీయూ విద్యార్థి సంఘ నాయకుడిగా ఉన్న చంద్రబాబు పోటీ చేసి గెలుపొందారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. రాజకీయంగా జన్మనిచ్చిన చంద్రగిరి నియోజకవర్గాన్ని పట్టించుకోకపోవడం, మంత్రిగా పనిచేసినా అభివృద్ధిని విస్మరించడంతో 1983లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున మేడసాని వెంకట్రామానాయుడు గెలుపొందగా, కాంగ్రెస్ ''ఐ'' తరఫున పోటీ చేసిన చంద్రబాబు నాయుడు ఓడిపోయారు. అనంతరం 1985లో ఎన్ఆర్ జయదేవ నాయుడు తెలుగుదేశం పార్టీ తరఫున గెలిచారు. అటు తర్వాత జరిగిన 1989 ఎన్నికల్లో గల్లా అరుణ కుమారి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి చంద్రగిరి పీఠాన్ని దక్కించుకున్నారు. 1994 ఎన్నికల్లో ఎన్టీయార్ ప్రభంజనంలో తెలుగుదేశం పార్టీ తరఫున నారా రామ్మూర్తి నాయుడు విజయం సాధించాడు. 1999లో తిరిగి కాంగ్రెస్ తరఫున అరుణకుమారి విజయం సాధించారు. అటు తర్వాత 2004, 2009 ఏక చక్రాధిపత్యంగా చంద్రగిరి నియోజకవర్గాన్ని గల్లా అరుణ శాసించింది. 2009లో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా తిరుపతి రూరల్, రామచంద్రాపురం, ఎర్రావారిపాళెం, చిన్నగొట్టిగల్లు, పాకాల, చంద్రగిరి ఆరు మండలాలు కలిపి నియోజకవర్గంగా మార్చారు. నియోజకవర్గంలో తిరుపతి రూరల్ మండలం జనాభా పరంగా, విస్తీర్ణంగా కూడా అతిపెద్దది. సగం మంది ఓటర్లు ఈ మండలంలోనే ఉన్నారు. తిరుపతి నగరానికి ఒకవైపు శేషాచలం అడవులు ఉంటే, మూడు వైపులా ఈ మండలం చుట్టుకుని ఉంటుంది. అటు తరువాత 2014 ఎన్నికలకు ముందు మంత్రి హోదాలో ఉన్న గల్లా అరుణకుమారి తన రాజకీయ ప్రత్యర్థి టీడీపీలో చేరారు.

ఆ పార్టీ తరఫున ఏడోసారి చంద్రగిరిలో పోటీ చేశారు. అయితే సామాన్య కార్యకర్తగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని వైఎస్సార్‌సీపీ తరఫున పోటీ చేశారు. గల్లా అరుణకుమారిని ఓడించి ఎమ్మెల్యేగా తొలిసారి చెవిరెడ్డి అసెంబ్లీలో అడుగుపెట్టారు. తిరిగి 2019లో చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 44 వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలుపొంది, ప్రభుత్వ విప్‌గా, తుడా చైర్మన్‌గా, టీటీడీ పాలకమండలి సభ్యులుగా నియోజకవర్గంలో రూ.2,437 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశారు. 2024 ఎన్నికల్లో అయన తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రస్తుతం సమన్వయకర్తగా కొనసాగుతున్నారు. తుడా చైర్మన్ హోదాలో ఆయన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్నారు.

ఏటా పెద్దఎత్తున లావాదేవీలు..

నియోజకవర్గం పరిధిలోని దామలచెరువు, తిరుచానూరు మామిడి మార్కెట్‌లకు దేశ, విదేశాల్లో ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయి. ప్రతి ఏటా దాదాపు రూ.1450 కోట్లకు పైగా లావాదేవీలు ఇక్కడ జరుగుతాయి. తిరుపతి పుణ్యక్షేత్రానికి ఒకవైపు శేషాచలం అడవులు, కొండలు ఉంటే, మూడు వైపులా చంద్రగిరి నియోజకవర్గం విస్తరించి ఉండడం విశేషం. ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం తిరుచానూరులోని పద్మావతి అమ్మవారు కొలువైన ఆలయం ఇక్కడే ఉంది. మహిళలు మాత్రమే ఉద్యోగులు ఉన్న రైల్వేస్టేషన్‌గా చంద్రగిరి రైల్వేస్టేషన్ దేశ చరిత్రలో నిలిచింది. నియోజకవర్గం పరిధిలోని రామచంద్రాపురం మండలంలో 250 ఎకరాల్లో విస్తరించి ఉన్నా శ్రీకృష్ణదేవరాయల కాలంలో నిర్మితమైన రాయలచెరువు రాష్ట్రంలోనే అతిపెద్ద చెరువుల్లో ఒకటిగా ప్రసిద్ధిగాంచింది.

జల్లికట్టుకు ప్రసిద్ధి

రాష్ట్రంలోనే జల్లికట్టు ఆటకు ప్రసిద్ధి చంద్రగిరి. సంక్రాంతి తర్వాత రోజు కనుమ రోజు నియోజకవర్గ పరిధిలో రంగంపేటలో జరిగే పరుష పందేల్లో వందల సంఖ్యలోని పశువులను ఆపేందుకు వేలాదిగా యువత పోటీపడతారు. అలాగే 40 ఎంపీటీసీలు, 39 మంది సర్పంచ్‌లు, ఇద్దరు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు ప్రాతినిధ్యం వహించే మండలంగా తిరుపతి రూరల్ మండలం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించింది. మండలం పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీలో కొంత భాగం తిరుపతి నియోజకవర్గం పరిధిలో ఉండడం వల్ల తిరుపతికి చెందిన ఎంపీ, ఎమ్మెల్యేలు సైతం మండల సమావేశాలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరుకానున్నారు.

చంద్రగిరి నియోజకవర్గంలో జూన్ 2019 నుంచి జూన్ 2023 వరకు వివిధ పథకాలతో లబ్ధి

పథకం పేరు	లబ్ధిదారులు	పొందిన మొత్తం
1అమ్మఒడి	35,646	155,42,13,630
2జగనన్న విద్యాదీవెన	24,795	87,36,39,677
3 జగనన్న వసతి దీవెన	19,212	32,48,82,360
4 రైతు భరోసా	36,115	202,48,49,600
5 పంటల బీమా	5,717	5,19,67,691
6 సున్నావడ్డీ పంట రుణాలు	8,243	2,62,19,359
7రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	3,392	2,02,00,150
8 మత్స్యకార భరోసా	2	2,000
9వైఎస్సార్ పెన్షన్ కానుక	55,664	628,79,58,000
10 వైఎస్సార్ చేయూత	16,858	106,28,62,500
11ఆసరా	59,778	342,70,12,483
12సున్నావడ్డీ	78,874	44,30,23,042
13 కాపు నేస్తం	2,589	10,61,10,000
14 ఈబీసీ నేస్తం	5,818	24,90,00,000
15 కల్యాణమస్తు	71	58,75,000
16 వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	17,595	72,02,53,181
17 వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	9,640	6,80,80,200
18 హౌసింగ్ (డీబీటీ)	10,045	109,03,03,124
19 వైఎస్సార్ బీమా	819	12,56,67,499
20 వాహనమిత్ర	3,525	10,36,80,000
21 నేతన్న నేస్తం	158	1,01,28,000
22 చేదోడు	2,208	4,42,70,000
23 కోవిడ్ సాయం	82,073	8,32,01,000
24 జగనన్న తోడు(వడ్డీ)	7,693	40,31,639
డైరెక్ట్ బెనిఫిట్స్ ట్రాన్స్‌ఫర్(డీబీటీ) మొత్తం		1871,14,48,135
ఇన్‌డైరెక్ట్ బెనిఫిట్స్(నాన్-డీబీటీ)		
25 హౌస్ సైట్స్	11,325	277,57,84,000
26 విద్యాకానుక	16,478	11,70,47,850
27 ట్యాబ్‌లు	2,429	3,20,84,018
28 జగనన్న తోడు(రుణాలు)	13,618	25,31,50,212త
29 గోరుముద్ద	16,506	16,38,57,371
30 వైఎస్సార్ సంపూర్ణ పోషణ	22,279	42,41,12,060
31 రైస్ కార్డులు	88,926	194,55,23,972
ఇన్‌డైరెక్ట్ బెనిఫిట్స్(నాన్-డీబీటీ) మొత్తం		571,15,59,483
డీబీటీ + నాన్ డీబీటీ మొత్తం		2437,93,44,614